624059101

సత్యంబు నందుండె సర్వంబు సృష్టించె
సత్యంబునందడగె సర్వసృష్టి
సత్యంబు లేని స్థలమేది కనుగొన్న
శుద్ధసత్త్వమదియె చూడరండి.

ఏకం సత్ విప్రా బహుధా వదంతి. సత్యము ఒకటే అయినప్పటికి ఋషులు దానికి అనేక నామములు చెప్పుతూ వచ్చారు. సత్యము ఏ ఒక్కరి సొత్తు కాదు. ఏ ఒక్కదేశమునకు సంబంధించినది కాదు. ఏ ఒక్క మతమునకు కూడను సంబంధించినది కాదు. ఏ ఒక్క కాలమునకు సంబంధించినది కాదు. దేశకాల పాత్ర మతాతీతమైనది సత్యము.. అన్నిదేశములవారు అన్నిమతములవారు అన్నికాలములవారు కూడను యీ సత్యమును అనుసరించటములో సర్వాధికారము వుంటున్నది. సత్యము ఎవ్వరిని అనుసరించదు. ప్రతిమానవుడు కూడను సత్యమునే అనుసరించాలి. మానవపితామహుడైన మనువు యీ సత్యమునే జగత్తుకు ప్రబోధిస్తూ వచ్చాడు.. మనువునుండియె ఆవిర్భవించినవాడు కనుక మనుజ అని మానవుడని యితనికి పేరు వచ్చింది. మానవుడు సత్యవాక్య పరిపాలనకై సర్వము త్యాగము చేయాలని మనువు యొక్క శాసనము. కాని దేశకాల పరిస్థితుల ప్రభావము పురస్కరించుకొని యీనాడు దీనికి విరుద్ధమైన మార్గము అనుభవిస్తూ వున్నది.

సత్యం జనవిరోధాయ అసత్యం జనరంజనం
సురావిక్రైయతే స్థానే దధ్యాదికం పేత్వా గృహేగృహే.

ఈనాటి మానవునకు అతిరుచిగా తోస్తుంది. సత్యము విరోధముగా భావిస్తూ వుంటారు. ఈనాటి మానవుడు అన్నింటిని తెలుసుకొనుటకు ప్రయత్నిస్తున్నాడు గాని సత్యాన్ని తెలుసుకొనుటకు ప్రయత్నించటం లేదు. సత్యము నుండియె సర్వభోగములు సర్వ భాగ్యములు లభిస్తున్నవి. ప్రాచీన కాలమునందు సత్యము వల్లనే పాలన చేయగలుగుతూవచ్చారు. సత్యమే శీలము, సత్యమే మతము, సత్యమే ప్రాణము, సత్యమే తపస్సు, సత్యమే దైవము. ఇట్టి నిత్యసత్యమును విస్మరించి ప్రాకృతమైన అనిత్యమైన అసత్యమును విశ్వసించి మానవత్వమును కోల్పోవటములో మానవుని బలహీనత ప్రకటితమవుతున్నది.

మనువు మరొక విషయమును కూడను ప్రకటితము చేస్తూ

వచ్చాడు. సత్యం బ్రూయాత్ ప్రియం బ్రూయాత్ నబ్రూయాత్ సత్యమప్రియం. అనగా ప్రియము కదాయని అసత్యమాడ కూడదు. అప్రియము కదాయని కేవలము సత్యమును కఠినముగా చెప్పకూడదు. ప్రతి మానవుడు సత్యమునే పలకాలి. ప్రీతికరమైన సత్యమును పలకాలి. దీనినే భగవద్గీత యందు అనుద్వేగకరం వాక్యం ప్రీతి హితంచయత్' ప్రీతి హితముగను అనుద్వేగముగను ప్రియముగను వుండాలి. కన్నులు లేని వ్యక్తిని మనము చూచినప్పుడు నిజముగా అతనికి కన్నులు లేవు ఇది సత్యము. సత్యము కదాయని గుడ్డివాడా అని పిలిచినప్పుడు అతనికి అప్రీతి తోస్తుంది. ఆపదము వినగనే అతనికి బాధకలుగుతుంది. పలికినది సత్యమే. వ్యక్తికి అప్రీతి కలిగించింది. ఒక కుంటివానిని చూచినప్పుడు కాళ్ళులేవని సత్యము మనకు తెలిసింది కాని అతనిని ఓ కుంటివాడాయని పిలచినప్పుడు అతని మనస్సు బాధ కలుగుతుంది. సత్యమైనప్పటికి అతని బాధకలగనటువంటి మార్గమును పురస్కరించుకొని వేరొక మార్గములో అతనిని పిల్చుటవు చాలా వుత్తమము. సత్యము సత్యమని ఇతరులకు బాధ కలిగించేటువంటి సత్యమును మనము ప్రవేశపెట్టకూడదు. మానవుని యొక్క నడతలను సక్రమమైనటువంటివిగా లేనప్పుడు మానవుని యొక్క వ్యక్తిత్వమునే కోల్పోతాడు. కనుక మానవత్వము యొక్క వ్యక్తిత్వమును మనము అభివృద్ధి గావించుకొనవలెనన్న సత్యమార్గమును, ప్రీతిమార్గమునం మనము అనుసరించాలి.

సమస్త వేదములకు ఉపనిషత్తు శిరస్సువంటిది. ఈ ఉపనిషత్తులందు ఈశావాస్య ఉపనిషత్తు శిరస్థాయికి పోయినటువంటిది. ఈశావాస్యోపనిషత్తు యజుర్వేదమునందు శుక్లవేదమునందు మంత్రరూపమై వుంటున్నది. ఇది కర్మమార్గమును పురస్కరించుకొని 39వ అధ్యాయము వరకు ప్రబోధిస్తూ వచ్చింది. 40వ అధ్యాయములో ప్రవేశించేటప్పటికి జ్ఞానమును ప్రారంభిస్తుంది. అక్కడినుండియే ఈశావాస్య ఉపనిషత్తు ప్రారంభమవుతుంది. కర్మమును ప్రతిపాదించేది జ్ఞానము. జ్ఞానమునకు ఆధారము కర్మ. కర్మ జ్ఞానములను సమన్వయము గావించేది ఉపనిషత్తు. కనుక మానవుడు చేయవలసిన కర్మలు తప్పక చేసియే తీరాలి. మంచి మంచి కర్మలు మంచి మనస్సుతో ఆచరించాలి. ఈ కర్మ యొక్క ఫలితమునేనే అనుభవించాలి అనే అభిమానమునకు అవకాశము ఇవ్వకూడదు. నేను చేయటం వల్లనే యీ కర్మ యొక్క ఫలితం పొందగలిగినాను అనేటువంటి అహంకారమునకు అవకాశము ఇవ్వకూడదు. ఈ అహంకార అభిమానములు మానవుని కర్మబంధితుని గావిస్తుంది. ఈ ఈశావా

624059103

స్య ఉపనిషత్తునందు మానవుడు యే భోగము అనుభవించవలసి వచ్చినను త్యాగముచేత భోగము ననుభవించమని ప్రబోధిస్తూ వచ్చింది. నిత్యజీవితములో మానవునకు భోగమునకు త్యాగమునకు పొత్తు కుదరదు. త్యాగి కేవలము భోగము జోలికి పోడు. భోగి త్యాగమును చింతించడు. ఇలాంటి పరిస్థితుల యందు త్యాగముతో కూడిన భోగము యేవిధంగా అనుభవించుటకు సాధ్యము వుతుంది? దీనినే ఈశావాస్యోపనిషత్తునందు ఆచరణలోని అహంకారమును అనుభూతిలోని ఆసక్తిని రెండూ విసర్జించినప్పుడు త్యాగమునకు భోగమునకు ఎట్టి భేదము వుండదు. కనుక అహంకార ఆసక్తులతో కూడిన కర్మలు యేమి చేసినప్పటికిని యివి త్యాగముతో కూడిన భోగములే. ఈ అహంకార అభిమానములందు స్వార్థము స్వప్రయోజనము శూన్యము. స్వార్థ స్వప్రయోజనములు లేని సర్వకర్మలు కూడను త్యాగముతో కూడిన భోగమంతే. కనుక ప్రతి మానవుడు కూడను విధిగా కర్మలు ఆచరించి యిది నా కర్మాచరణ యొక్క ఫలితము అనే అహంకారమునకు అవకాశము యివ్వకూడదు. నేను చేసిన కర్మల యొక్క ఫలితము కనుక దీనిని నేనే అనుభవించాలని అవకాశము యివ్వరాదు. ఇదియే ఆత్మతత్త్వమును ప్రబోధించిన ఈశావాస్యము. ఈ విధమైన అహంకారమును అభిమానమును త్యాగముగావించి అనుభవించే భోగమే నిజమైన యోగమని నిరూపిస్తూ వచ్చింది.

యోగమనగా ఏమిటి? యోగమనగా అనేక సాధనల చేత ప్రాప్తించుకొన్నట్టి, క్రోడీకరించుకొన్నట్టి దివ్యమైన సంపత్తి. దీనినే భగవద్గీతయందు యోగక్షేమం వహామ్యహం. నీ యోగక్షేమములను నేను చూచుకుంటానన్నాడు. యోగక్షేమములనగా ప్రాకృతమైన దృష్టితో మనము విచారించినప్పుడు మనకేను సమాచారములు మన యిల్లు వాకిలి ఆలుబిడ్డలు పరిస్థితులను ప్రశ్నించుకోటం అనుకుంటున్నాం. ఈ ప్రాకృతమైన విచారణకు యోగమనే పేరు సార్థకము కాదు. మానవుడై పుట్టి మానవాతీతమైన దివ్యత్వాన్ని అనేక సాధనల చేత సాధించి దానిని పొందిన పవిత్రమైన స్థితికి యోగమని పేరు. అనగా అప్రాప్తమైన దివ్యత్వమును ప్రాప్తించుకొనటమే యోగము. ఇది అగోచరమైన దివ్యమైన తత్త్వాన్ని గోచరింప చేసుకోటమే యోగము. కేవలము ఒక విధమైన దివ్యత్వముతో కూడి కంటికి కనుపించక, చెవులకు వినిపించక, మనసుకు అనిపించక హృదయమును కరిగించక దివ్యమైన స్థాయిలో వుండిన తత్త్వమును అనుభూతికి తెచ్చుకోటమే యోగము. అవ్యక్తమై గూఢముగా నున్న తత్త్వాన్ని వ్యక్తీకరింప చేసుకోటమే యోగము. అట్టి సర్వసాధనల చేత సాధించిన దివ్యత్వ

మైన యోగమును రక్షించుకోటమే క్షేమము. కనుక యోగక్షేమ మనగా మానవా
తీతమైన దివ్యత్వాన్ని సంపాదించుకోటం, ఆ సంపాదించుకున్న దివ్యత్వమును
కాపాడుకోటమే యోగక్షేమము యొక్క అంతరార్థము. ఈ యోగక్షేమములతో
కూడిన దివ్యత్వమునకే త్యాగముతో కూడిన భోగమని చెప్పవచ్చు. కనుక త్యాగ
ములో కూడిన యోగము మానవత్వానికి అత్యంత అవసరము. ఇట్టి త్యాగమునకు
పూనుకున్నప్పుడు మానవత్వములోనే దివ్యత్వమైన వ్యక్తిత్వము ఆవిర్భవిస్తుంది.
కాన మానవుడు ఉపనిషద్వాక్యములను తృణీకరించక దివ్యమైన భావముచేత
దానిని క్రోడీకరింపచేసుకొని దానిని నిత్యాచరణలో వుంచుకొనుటకు తగిన కృషి
చెయ్యాలి.

మానవుడు కేవలము శారీరక మనస్సు ఆధ్యాత్మిక తత్త్వములతోనే
కూడినవాడు కాదు. ఇతనికి అతీతమైన ప్రజ్ఞాశక్తి కూడను వుంటున్నది. దీనినే
ప్రజ్ఞ అన్నారు. ఈ ప్రజ్ఞాశక్తిని ప్రతిమానవుడు దృష్టియందుంచుకోవాలి. ఇది
మనస్సునందును శరీరమునందును అంతఃకరణ యందును అన్నింటి యందు
ను సర్వవ్యాపకమై వుంటున్నది. అంతఃకరణ అనగా ఏమిటి? ఇక్కడనే త్యాగము
తో కూడిన యోగము మనకు ప్రాప్తిస్తుంది. అంతఃకరణ అనగా మనస్సు బుద్ధి
చిత్తము అహంకారము యీ నాల్గింటి సమ్మిళితమైన స్వరూపాన్నే అంతఃకరణ అం
టారు. ఇక్కడ మనస్సు అనగా ఏమిటి? మనస్సనగా నిరంతరము చింతించు
కోటమే. సంకల్పవికల్పకాత్మకం మనః అన్నారు. సంకల్ప వికల్పాలతో కూడి వుం
టుంటుంది. ఇది ఒక వస్త్రము. ఈ వస్త్రమునకు పడుగుపేక అనగా నిలువు అడ్డ
ము అనే దారములు చేరి వుంటున్నాయి. ఇదియే సంకల్ప వికల్పకాత్మకమైనది.
మనము ఒకవైపున వున్న దారమును తీసివేస్తూ వస్తే బట్ట లేదు. అదేవిధముగ
నే యీ సంకల్పములనే దారములను మనము తీసివేస్తూ వస్తే, మనస్సనే స్వరూప
మే వుండదు. దీనినే మనన త్రాణ సమ్మిళితం అన్నారు. ఈ సంకల్పముల ద్వారనే
మనన త్రాణ శక్తిని మనము పెంపొందించుకుంటున్నాము. ఈ మనస్సు సంకల్ప
ములతో కూడిన స్వరూపము. చిత్తము అనగా చింతించటమే. తత్త్వాన్ని
మనము చింతించటము. బుద్ధి అనగా నిర్ణయాత్మక శక్తి. నిత్యానిత్యవిషయ
పరిశీలన చేసే దివ్యమైన తెలివి. ఇంక నాల్గవది అహంకారము. అహంకారమ
నగా ఆకారమునే పురస్కరించుకొని నేను అని భావించుకోటమే అహంకారము.
ఆకారము నేను అనుకోటమే అహంకారము. అహం + ఆకారము యిది అహం
కారము. మనస్సు, బుద్ధి, చిత్తము, యింద్రియ అహంకారము యీనాలుగు మనస్సు

యొక్క వికార స్వరూపములే. మనస్సే యిన్ని రూపములను ధరిస్తూ వుంటున్నది. ఒకే మనస్సుకే యిన్ని పేర్లు సంభవిస్తూ వస్తున్నాయి. ఒకే బ్రాహ్మణుడు వంట చేస్తుంటే వంట బ్రాహ్మణుడు అంటాము. అదే బ్రాహ్మణుడు పూజ చేస్తుంటే పూజారి బ్రాహ్మణుడంటున్నాము. అదే బ్రాహ్మణుడు teach చేస్తుంటే teacher బ్రాహ్మణుడు అంటాము. అదే బ్రాహ్మణుడు పంచాంగము చెబుతుంటే పంచాంగ బ్రాహ్మణుడంటాము. బ్రాహ్మణుడు ఒక్కడే. ఐనప్పటికిని తన వృత్తిని పురస్కరించుకొని అతని పేర్లు వేరు వేరుగా వస్తుంటాయి. కనుకనే మనస్సు అనేక వృత్తులతో కూడినప్పుడు దినికే బుద్ధి, దినికే చిత్తము, దినికే అహంకారము దినికే మనస్సు అని పేర్లు వస్తున్నాయి. ఇవన్నీ మనస్సు యొక్క పర్యాయ పదములు. అంతఃకరణ అని ప్రత్యేకంగా లేదు. మన కరణములన్నియు బయలుకు కనుపిస్తున్నాయి. కన్ను బయలుకు కనుపిస్తుంది. చెవి బయలు విషయాన్ని వింటుంది. ముక్కు బయలుగాలిని పీలుస్తుంది. ఇవన్నీ బహిర్ కరణములు. మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము అంతఃకరణములు. లోపల పని చేస్తున్నవి. కనుక వీటికి అంతఃకరణములని పేర్లు వచ్చాయి. అంతఃకరణ త్యాగము చేత బహిర్ కరణములను మనము అనుభవించినప్పటికి యిది త్యాగములో చేరిన భోగమవుతుంది. కనుక మొట్టమొదట అంతఃకరణ మనము పరిశుద్ధిగావించుకోవాలి.

ప్రతిమానవుడు కర్మాచరణకు కంకణము కట్టుకోవాలి. కర్మలేక చిత్తమునకు శుద్ధి కలుగదు. కనుక వేదమునందు చిత్తస్య శుద్ధయే కర్మః అన్నారు. చిత్త శుద్ధి నిమిత్తమై ప్రతిమానవుడు సత్కర్మలాచరించాలి. ఈ సత్కర్మలనగా ఏమిటి? ఫలాపేక్ష లేకుండా, స్వార్థమనేది వుండకుండా కర్మలు ఆచరించటమే నిష్కామ కర్మ అన్నారు. ఈ నిష్కామ కర్మకే భోగములో కూడిన త్యాగమని పేరు పెట్టారు. ఇవి ధమైన భోగములో కూడిన త్యాగమును ఈశావాస్యోపనిషత్తు అనేక విధములుగా బోధిస్తూ వచ్చింది. కేవలము అకర్ముడు కాకూడదు కాయము కర్మ నిమిత్తము ఆవిర్భవించింది. కర్మ కాలమును పవిత్రము గావించేది. కాలము ఒక విధమైన కర్తవ్యముతో కూడినటువంటిది. కాల, కర్మ, కారణ, కర్తవ్యము యొక్క జీవితమే మానవుని యొక్క ప్రధానమైన లక్ష్యము. కాల కర్మ కారణ కర్తవ్యములలో కూడిన మానవత్వాన్ని మనము యే విధమైన మార్గములో ప్రవేశపెడుతున్నాము. నిరంతరము స్వార్థము, స్వప్రయోజనము స్వార్థము స్వప్రయోజనమే. ఇంక త్యాగములో కూడిన భోగము ఏ విధముగా

624059106

లభిస్తుంది. భోగముతో కూడిన రోగముగా రూపొందుతుంది. మానవుడు యోగి
కావాలిగాని భోగి కాకూడదు. భోగమనగా ఏమిటి? కేవలము ఆహార నిద్రా భయ
మైథునాదులతో జీవితము వ్యర్థము గావించుకొనుటయే భోగము. దేహమును
కాపాడుకొనే నిమిత్తము ఆహారము అత్యవసరము. భిక్షాన్నం దేహరక్షార్థం వస్త్రం
శీత నివారణం. మానవ జీవితమంతయు రోగములోనే కూడి వుంటున్నది.

మలినపు కంప రోగముల ముగ్గెడు సేవక గంపు జాతసం
చలనము పొందు దుంప భవసాగర మీదగలేని కంపు అం
బలపాటితమ్ము చూడ మన మెప్పుడు దలంపగ దేహమింకని
శ్చలమని నమ్మబోకు మనసా హరిపాదము లాశ్రయింపవే.

ఇది కేవలము కుళ్ళిపోయే దుంప వంటిది. కూలిపోయే రథము వంటిది. ఇతే
దీని రోగమును మనము నివారించుకునే నిమిత్తమై ఔషధము సేవించాలి.
ఏది రోగము? ఏది ఆరోగ్యము? అన్ని రోగములే. ఆకలి ఒక రోగము. అన్నము
ఔషధము. దాహము ఒక రోగము. నీరు ఔషధము. ఇవన్నీ కూడను ఒక్కొక్క
ఔషధమును సేవిస్తూ వుంటున్నాం. ఆనందము కావాలనేది ఒక రోగము. ఆనంద
మునకు కర్మాచరణే ఔషధము. ఆనందము కావాలని ఆశిస్తూ దానికి తగిన
కృషిని మనము చేయకపోయినప్పుడు ఆనందము ఏరీతిగా లభ్యమవుతుంది.
ఆనందము తన స్వరూపమే అయినప్పటికిని దానిని అనుభవించటానికి మాన
వుని ప్రయత్నము అత్యవసరము. తట్టలో పొటాటో చపాతి పొటాటో చపాతి
పెట్టుకొని పొటాటో చపాతి, పొటాటో చపాతి అని వంద పర్యాయములు చెప్పిన
ప్పటికి మన పొట్ట నిండదు. మన పొట్ట నింపుకోవాలంటే నోటికి చేతికి పని
పెట్టాలి. చేతిలో కర్మనాచరించాలి. నోటితో దివ్యమైన నామమును స్మరించా
లి. ఈ రెండింటి పరిశ్రమ ద్వారానే మనకు ఆనందము ప్రాప్తిస్తుంది. కనుక
మానవునికి రోగముకానటువంటిది యీ జగత్తులో ఒక్కటి కూడను లేదు.
కాని దానిని మనము యోగముగా మార్చుకునే కృషి చేయాలి. కనుకనే దానికి శాస్త్ర
ములన్నీ కూడను ఒక పర్యాయము భుజించినవాడు యోగి అన్నారు. రెండు పర్యా
యములు భుజించినవాడు భోగి అన్నారు. మూడు పర్యాయములు భుజించిన
వాడు రోగి అన్నారు. నాలుగు పర్యాయములు భుజించినవాడు బ్రతికి చచ్చిన
వానితో సమానమన్నారు. కనుక నిరంతరము పొట్ట నింపుకునే నిమిత్తము
ప్రాకులాడుతున్నామే గాని జీవితమును సుఖశాంతులతో దివ్యమైన మార్గము
లో ఆదర్శవంతమైన జీవితమును అందించుటకు మనము కృషి చేయుటలే

624059107

లేదు.

విద్యార్థులారా! సమస్త పదార్థములు కూడను కాలానుగుణ్యము గా
నశించునవే. కాల కర్మ కారణ కర్తవ్యములు కలిసి వచ్చినప్పుడు కాయము కూడ
ను వదల వలసి వచ్చునది సత్యమే. కాని కాయము మరణించి నప్పటికి ఆదర్శ
ము శాశ్వతముగా చిరస్థాయిగా వుంటుంది. అదే చిరంజీవి తత్వము. ఆ ఆదర్శ
మును అందించు వ్యక్తిగా మనము తయారు కావాలి. ఈ ఆదర్శమే తరతరముల
వరకు ప్రజల హృదయము లోపల శాశ్వతముగా నిల్చివుంటుంది. కనుక మనకు
ఆశలు వుండవలసిందే. ఆశలకు కూడను ఒక మితము వుండాలి. ఆ మితమును
పురస్కరించుకొని సమాజమును దృష్టియందుంచుకొని కర్తవ్యకర్మలు ఆచరిం
చటానికి ప్రయత్నించటమే త్యాగమునకు తగిన భోగము. నిజముగా పరోప
కార సంబంధ కార్యములో మనము ప్రవేశించినప్పుడు మనకు కలిగే ఆనందము
యింత అంత కాదు. ఆ త్యాగము చేతనే యీ ఆనందమనే భోగమును మనము
అనుభవించ గలుగుతాము. ప్రతిఫలాపేక్షచేత మనము కర్మలు ఆచరించినప్పుడు
మనకు ఆనందము లభ్యము కాదు. కనుక ప్రపంచములో మనము మరచవల
సినవి రెండు. ఈ రెండింటిని మనము సాధిస్తే యిదే త్యాగముతో కూడిన భోగమై
పోతుంది. ఏమిటి యీ మరచవలసినది. మనము యితరులకు చేసిన ఉప
కారమును మరచిపోవాలి. దీనిని మరచకుండా మన హృదయమం నందే వుంచు
కున్నప్పుడు ఆ వుపకారమునకు ప్రతిఫలము అపేక్షించుకుంటూ మనము
కొంత నిరాశకు గురికావచ్చును. లేక ద్వేష అసూయలకు కూడను మార్గము
తీయవచ్చును. కనుక మనము వుపకారము చేసిన అప్పటికప్పుడే మరచి
పోవాలి. ఇక రెండవది. ఇతరులు మనకు చేసిన అపకారమును మరచిపో
వాలి. ఇతరులు మనకు చేసిన అపకారమునే మనము చింతిస్తూ వుంటే దానికి
ప్రతి అపకారము చెయ్యాలని మనకు దుర్భావములు ఆవిర్భవిస్తాయి. కనుక అట్టి
దుర్భావములు ఆవిర్భవించకుండా వుండటానికి మనము యితరులు మనకు
చేసిన అపకారమును కూడను అప్పటికప్పుడే మరచిపోవాలి. మనము యితరు
లకు చేసిన వుపకారము యితరులు మనకు చేసిన అపకారము రెండింటిని
మరచటమే త్యాగముతో కూడిన భోగమై పోతుంది. అట్లు కాకుండా నిరంతర
ము చేసిన ఉపకారాన్ని పరులు చేసిన అపకారాన్ని స్మరిస్తూ వుంటుంటే కేవలము
మనము మలినపు కొంపగా రూపొందుతాము. ఇది కేవలము ఒక దుర్గంధముతో
కూడిన దిబ్బవలె తయారౌతుంది మన దేహము. ఇది మంచిది కాదు. దీని

మనము చింతిస్తామో దాని యొక్క గుణముగా మనసు వుంటుంది.

భారతీయ సాంప్రదాయమునందు కర్మ ఫలము తప్పినది కాదు. భారతీయుల విశ్వాసము నాలుగు రకములైన విశ్వాసములు. కర్మ ఫలము విశ్వసించేది వారి మొట్టమొదటి విశ్వాసము. అవతార తత్వాన్ని విశ్వసించేది వారి రెండవ విశ్వాసము. మనము ఏది చేసినప్పటికి దాని ప్రతి ఫలము తప్పునది కాదు అని అనేది మూడవ విశ్వాసము. ఇంక నాల్గవది ఈ జగత్తునందు మనము ప్రతి విషయమునందు కూడను కొన్ని రకములైన పవిత్రత అనే గాఢమైన విశ్వాసము వుంటున్నది. పవిత్రము, ప్రశాంతి, పట్టుదల ఈ మూడింటి చేత మనము ఈ నాల్గింటిని సాధించవచ్చును. ఈ మూడింటి యొక్క తత్వాన్ని మనము చక్కగా దిట్టముగా సాధించాలి. కనుక విద్యార్థులైన యువకులు ఇప్పటినుండే ఈ పవిత్రమైన మార్గములో ప్రవేశించి మనము త్యాగముతో కూడిన భోగములు అనుభవించటానికి ప్రయత్నించాలి. రోగముతో కూడిన భోగమును ఆశించకూడదు. త్యాగము. త్యాగము. త్యాగమే మనకు వుండిన భోగము. అనేక పర్యాయములు చెప్పాను. న కర్మణా న ప్రజయా ధనేన త్యాగేనైకే అమృతత్వమానశుః. మనము పీల్చుకున్న గాలిని మనము తిరిగి వదలకపోతే మనకు క్షేమం కలుగుతుందా హాని కలుగుతుందా? ఊపిరితిత్తులు దెబ్బతింటాయి. తీసుకున్న ఆహారము తిరిగి మనము విసర్జించకుండా పోతే ఇది వుపకారమా అపకారమా? త్యాగమా? భోగమా? కాదు. రోగముగా తయారౌతుంది. కడుపు చెడిపోతుంది. కనుక ఏ విధముగా మనము తీసుకున్నప్పటికి దానిని విసర్జించవలెనో అదే రీతిగా సంపాయించిన ధనము త్యాగము చేస్తూ రావాలి. మన ధనము ఏమిటి? జ్ఞాన ధనము. విద్యాధనము, యవ్వన ధనము, ఆనంద ధనము ఇవన్ని మనకు ధనముతో కూడినవే. విద్యాధనము మనము ఆర్జించాము ఆ విద్యను ఇతరులకు బోధించే దాంట్లో మనము త్యాగము చేయాలి. ఆ త్యాగము చేత మన విద్య పోషించుకొని మరింత అభివృద్ధి గావించుకుంటుంది. దానిని ప్రబోధ చేయకుండా పోయిన మన విద్య అడుగంటి పోతుంది. ఎంత త్యాగము చేస్తూ వుంటావో అంత అభివృద్ధి గాంచుతుంది. ఎవరికో మనము వుపకారము చేస్తున్నామని భావించరాదు. మనకు మనమే వుపకారము చేసుకుంటున్నాము. ఈ బోధన ఇతరులకు చేయటంచేత ఆ బోధన యొక్క ప్రభావము మనలో దిన దినాభివృద్ధి గావిస్తుంది.

విద్యార్థులారా! మన జీవితము పెరగటము మాత్రమే మనము

624059109

చూచుకుంటున్నాము. ఈ జీవితములో తరిగే తత్వము ఏమిటో మనము విచారిం
చటం లేదు. ఆయువుతో బాటే మన జీవితము నిండివుంటున్నాది. మన దేహము
ఎంత పెరుగుతూ వస్తుండాదో అయుష్షు అంత తరుగుతూ వస్తుండాది. ఈనాడు
సూర్యోదయము, సూర్యాస్తమయమును గురించి మనము ఎంతో ఆనందిస్తూ
వుంటుంటాం. సూర్యోదయమైందంటే ఆహా సూర్యోదయమైంది వెలుతురు వచ్చిం
ది యింక మన పనులు మనం ప్రారంభిస్తామని ఆనందిస్తారు. కానీ సూర్యోదయము
కాగానే ఆహా! యింక ప్రశాంతముగా నిద్రించవచ్చు. దేహానికి సరియైన విశ్రాంతి యి
వ్వవచ్చునని ఆనందిస్తున్నాం.. ఇది కేవలము అజ్ఞానము యొక్క ప్రభావమే. ఈ సూ
ర్యోదయ సూర్యాస్తమయముల చేత మనము ఎంత ఆనందిస్తున్నామో ఆ సూర్యోద
య సూర్యాస్తమయములు రెండూ మన ఆయుః ప్రమాణములను తీసుకుపోతు
న్నాయి. దీనిని మనం విచారించటం లేదు. కనుక ప్రతి మానవుడు సూర్యోదయ
సూర్యాస్తమయములకు పూర్వమే తన కర్తవ్యమును నిర్వర్తించాలి. రామకృష్ణ పర
మహంస కూడను తెల్లవారి మొదలు రాత్రి వరకు ఆదివ్యదర్శన నిమిత్తమై ప్రాకు
లాడుతూ వచ్చాడు. పడక వేసుకోటానికి ముందు అటూ యిటూ చూచేవాడు. అయ్యో!
ఈనాడు కూడను వ్యర్థమైపోయెనే. యీనాడు కూడను నా కృష్ణుడు నాకు కనుపించ
టంలేదు అని విచారములో పవళించేవాడు. ఒక్కొక్క దినమును ఒక్కొక్క క్షణ
ముగా భావించి ఆదివ్యమైన అనుభూతి కొరకై అనేకరకములుగా బాధలు ప
డ్డారు. పూర్వము మహర్షులందరు యిలాంటి తాపత్రయమే తపస్సుగా మార్చి
కొని దివ్యమైన ఆత్మతత్వాన్ని అనుభవిస్తూ వచ్చారు.

తపస్సనగా ఏమిటి? కేవలం తలక్రిందులు పెట్టి కాళ్ళు పైకి పెట్టి
ఏదో ఒక విధమైన దీక్షను పూనుకోటం కాదు. త్రికరణ శుద్ధి. మనోవాక్కాయము
లను ఏకం గావించుకొనుటే తపస్సు. అదియే మహాత్ముల యొక్క ప్రభావము.

మనస్యేకం వచస్యేకం కర్మణ్యేకం మహాత్మనాం
మనస్ అన్యత్ వచస్ అన్యత్ కర్మణ్ అన్యత్ దురాత్మనాం.

మనసులో ఒకటి మాటలో మరొకటి క్రియలో యింకొకటి యే మాత్రము తపస్సు
కాదు. అది తమస్సుగా మారుతుంది. మానవత్వము చాలా విలువైనది. చాలా పవి
త్రమైనది. అనుభవించ తగినది. ఆనందించ తగినది. జంతూనాం నరజన్మ
దుర్లభమే. దుర్లభమైన నరజన్మ మనకు ప్రాప్తించినందుకు దీనిని అప్రాప్త రూ
మైన ప్రాప్తిలో మనము అనుభవించాలి గాని దుష్ప్రాప్తమైన ప్రాప్తిలో మనము
వ్యర్థము చేయకూడదు. లోక సంబంధమైన విద్యలన్నియు అభ్యసించుటములో

తప్పు లేదు. కాని దివ్యమైన మార్గాన్ని కొంతవరకు చిత్తమునందుంచుకొని దానిని కూడను మనము పోషించుకోటానికి ప్రయత్నించాలి. కనుక మనము యోగులమనిగాని, రోగులమనిగాని, భోగులమనిగాని కాదు. ప్రతి మానవుడు కూడను యోగి భోగి జోగి బైరాగి యీనాల్గింటి తత్త్వమునందు దివ్యమైన త్యాగము మాత్రమే సమత్వమైనదిగా వుంటున్నది. కనుక యీ త్యాగమే ప్రతి మానవునికి ప్రధానమైన గుణము.

విద్యార్థులారా! ఉపనిషత్తులు ఎంతటి ఘనమైన విషయాలను ఎంతో సులభంగా అందిస్తూ వచ్చాయి. ఆ యొక్క సూక్ష్మమైన విషయాన్ని మానవుడు గుర్తించటానికి ప్రయత్నించటం లేదు. ప్రతి దానియందు కూడ రహస్యం వుంటుండాది. ఈ రహస్యం ఎక్కడ వుంటుంటాదంటే బాధలయందు వుంటుంటాది రహస్యం. దీనిని పురస్కరించుకొనియే అశాంతిలోని ప్రశాంతి, ప్రశాంతిలోని ప్రకాంతి, ప్రకాంతిలోని పరంజ్యోతి, పరంజ్యోతిలోని పరమాత్మ తత్త్వం అని కూడ నిరూపిస్తూ వచ్చారు. కనుక చీకటి లేకపోతే లైటుకు విలువ లేదు. ఆకలి లేకపోతే అన్నమునకు కూడా విలువ యివ్వరు, వేడి లేకపోతే ఎయిర్ కండిషనర్ ఎవ్వరూ కొనుక్కోరు. దీనిని పురస్కరించుకొనే న సుఖాత్ లభ్యతే సుఖం. సుఖము చేత మనకు సుఖం లభించదు. కష్టం చేత దుఃఖము చేత మనకు సుఖం లభిస్తుంది. ఇరువది నాలుగు గంటలు కూడా ఎయిర్ కండిషన్ రూములో కూర్చుంటే ఎయిర్ కండిషన్ విలువ కూడా ఎవ్వరికి తెలియదు. రెండు గంటలు ఎండలో చుట్టి తిరిగి ఎయిర్ కండిషన్ రూములోకి ప్రవేశించినప్పుడు దీని విలువ మన కర్థమవుతుంది. మానవ జీవితము సుఖదుఃఖములతో కూడినదిగా వుంటుంటాది. లాభనష్టములతో చేరినదిగా వుంటుంటాది. శీతోష్ణములతో కూడినదిగా వుంటుంటాది. ఈ రెండు భావములు లేకుండా పోతే, ద్వైతము లేకపోతే అద్వైతానికి విలువ లేదు. మానవుడు కొంత గ్రుడ్డిగా వుంటున్నాడు. A man with dual mind is half blind. కనుక మనము అది యిది అని రెండు విధములైన మార్గములలో ప్రవేశపెట్టుకున్నాము. That అదే తత్. This యిదే త్వమ్. This నేను. That అతను. అతను, నేను. రెండింటిలోని ఏకత్వానికి ప్రయాణం చెయ్యాలి. I నుండి He కి చేరాలి. అసత్యమునుండి సత్యానికి కాదు మనం ప్రయాణం చేయవలసింది. Lesser truth to higher truth. ఇది ఎట్లాంటిది? ఒక పెద్ద circle వుంటుంటాది.

పూర్ణమదః పూర్ణమిదం పూర్ణాత్ పూర్ణముదచ్యతే.

624059111

పూర్ణస్య పూర్ణమాదాయ పూర్ణమేవావశిష్యతే.

ఇది పూర్ణమైన పెద్ద సర్కిల్. ఈ circle లోపల చిన్న circle వుంటున్నది. ఆ circle లోపల యింకో చిన్న circle వుంటుందది. ఆ చిన్న circle దేహము ఆ పెద్ద circle మైండ్. అన్నింటి కన్న పెద్ద circle ఆత్మ. ఆత్మ circle ఎవాటికి మారదు. ఈ చిన్న circle యీ దేహమనే దానిని చాలా విశాలం విశాలం చేసుకుంటూ ఒక విశాలమైన భావంలో మనం ప్రవేశించాలి. ఈ చిన్న circle ని విశాలం చేసుకుంటూ మధ్య circle లో మనం ప్రవేశించాలి. మైండ్ లో మనం కూడాలి. ఈ మైండ్ ను కూడ విశాలమైన మైండ్ గా చేసుకొని ఆత్మలో merge కావాలి. అప్పుడే అన్నింటి యొక్క యేకత్వం ప్రాప్తిస్తుంది. ఒక చిన్న ఉదాహరణము. గడియారము వుంటుంటాది. wall clock. దానిలోపల మూడు ముళ్లు వుంటున్నాయి. ఒకటి సెకండు ముల్లు, రెండవది మినిట్సు ముల్లు, మూడవది hours ముల్లు. ఏది మనకు ప్రధానం. Hour ముల్లు లేకుండా second ముల్లు వున్నా ప్రయోజనం లేదు. seconds ముల్లు లేకుండా hours ముల్లు వుంటున్న ప్రయోజనం లేదు. ఈ మూడూ అవసరమే. ఇతే యీ మూడు ముళ్ళు లోపల ప్రధానమైన ముల్లు ఏది? seconds ముల్లు. అరవై యిండ్లు ప్రయాణం చేస్తూ వస్తుంది. అరవై యిండ్లు ప్రయాణం చేసేటప్పటికి నిమిషముల ముల్లు ఒక్క యింటికి ప్రయాణం చేస్తుంది. మినిట్సు ముల్లు అరవై యిండ్లు ప్రయాణం చేసేటప్పటికి hours ముల్లు ఒక్క యిల్లు ప్రయాణం చేస్తుంది. మన దేహమే ఒక wall clock. ఈ శరీరమనే యింట్లో యనేక సత్కర్మలనే seconds చేసినప్పుడు mind ఒక పవిత్ర స్థానానికి చేరిపోతుంది. ఈ mind అనేక సచ్చింతనలు సలిపినప్పుడే ఆత్మ ఒక్క పవిత్ర స్థానానికి చేరిపోతుంది. కనుక శరీరములో సత్కర్మలు మనస్సులో సచ్చింతనలు సలిపినప్పుడే ఆత్మ ఆనంద స్థాయికి చేరిపోతుంది. ఆత్మ ప్రశాంత స్థితికి చేరాలి ఇంత్రమైన యీ సత్కర్మలు, సచ్చింతనలు అత్యవసరము. Hour ముల్లు లేకపోతే minutes ముల్లు, seconds ముల్లు వుపయోగం లేదు. కనుక ప్రపంచములోపల వుండినటువంటి నిజమైన సార్థకత రెండు వుంటున్నాయి. నేల, నింగి వెలుగు. అనగా నేల, ఆకాశము, వెలుగు. ఈ మూడు ప్రతి జీవికి ఆధారము. ఆధారము ఆహారము రెండూ లేకపోతే జీవులే లేవు. ఎక్కడ ఆత్మనో అక్కడ నీరు గాలి వుంటుంటాయి. నీరు గాలి లేకపోయినా ఆత్మ వుండ వచ్చుగాని ఆత్మ లేకుండా మాత్రం నీరు గాలి వుండటానికి వీలుగాదు. ఆత్మ నిర్గుణం, నిరంజనం సనాతనం, నికేతనం, నిత్య శుద్ధ ముక్త నిర్మల స్వరూపిణం. ఆత్మకే మాత్ర ము

దేనితోనూ సంబంధము లేదు. ఆత్మను పురస్కరించుకొనే యివన్నీ పోషించుకుంటూ వస్తున్నాయి. జీవిస్తూ వస్తున్నాయి. కొడుకు లేని తండ్రి వుండవచ్చుగాని లోకములో తండ్రి లేని కొడుకు వుండడు కదా! చేపలు లేని జలం వుండవచ్చుగాని జలము లేకుండా చేపలు వుండటానికి వీలుకాదు. గాలినీరు లేని ఆత్మ వుందిగాని ఆత్మ లేని గాలి నీరు వుండటానికి వీలుకాదు. ఆత్మను ఆధారం చేసుకునేవి యీ పంచ భూతములు. ఈ పంచ భూతముల స్వరూపమే పరమాత్మ యొక్క దివ్య స్వరూపము. ఈ మహత్తరమైన తత్వాన్ని త్యాగ భావముతో అనుభవించుకోటమే భోగములో సమానము.

ప్రతిక్షణం మనము యీ పంచ భూతములను అనుభవిస్తున్నాము. ఒక్క క్షణమైనా గాలిని బిగపట్టితే ఉక్కిరిబిక్కిరై పోతుంది జీవితం. మన చుట్టూ గాలి తిరుగుతూనే వుంటుంటాది. మన పరిసర ప్రాంతమంతా కూడను సర్వత్రా గాలి వుంటుండాది. కంటికి కనుపించదు. చేతికి చిక్కదు. అదేవిధముగా దైవత్వం సర్వత్రా వుంటుంటాది. సర్వతః పాణిపాదం... ఎక్కడ చూచినా వుండినప్పటికి కంటికి కనుపించదు. చేతికి చిక్కదు. అనుభూతికి మాత్రమే అర్థమవుతుంది. అనుభూతి ప్రత్యక్ష ప్రమాణమనుకుంటున్నారు మూర్ఖులు. ఇది ప్రత్యక్ష ప్రమాణానికి యేమాత్రం చిక్కదు. అందువలననే అప్రమేయుడు అన్నారు భగవంతుని. ఈ టంబ్లరు లోపల నీరు వుంది. దానిలో చక్కెర వేశాము. అది నిమిషాల్లో కరిగి పోయింది. ఆ చక్కెర ఎక్కడ వుంది? నీటిలో సర్వత్రా వుంటుండాది. అడుగునా వుంది పైనా వుంది చుట్టూ వుంది. కానీ కంటికి కనుపించదు. చేతికి చిక్కదు. ఒక్క చుక్క నాలుకపై వేసుకుంటే అప్పుడు వున్నదని సత్యము గుర్తిస్తుంది. అనగా అనుభూతికే యిది వున్నదనే అర్థము తెలుస్తుంది గాని ప్రత్యక్ష ప్రమాణమునకు యిది యేమాత్రము తెలియదు. కనుక సాధన చేత ఆనందమును అనుభవించినప్పుడు యిదియే ప్రత్యక్షానుభూతి. కనుక ఆత్మాన్వేషణ సలుపుతూ ఆనందాన్ని ఆశిస్తూ సాయుజ్య సాఫల్యములకు సరియైన సాధనలు సలుపుతూ యీ ప్రేమ తత్వాన్ని పెంచుకున్నప్పుడే మనలో ఆ ప్రేమ స్వరూపము సాక్షాత్కరిస్తుంది. ప్రేమ లేని హృదయము లోపల ప్రేమ పంట పండదు. ప్రేమ పంట లేనప్పుడు ప్రేమ ఫలము మనకు కనుపించదు.

ప్రేమ రహిత మరు భూములలో
ప్రేమాంకురములు పెంపొంద
ప్రేమావేశములో ప్రేమసుధా వర్షము వర్షింపగ

624059113

# ప్రేమనదులు ప్రవహింపగ

మురళి గానము సేయగదే కృష్ణా గానము సేయగదే.

గోపికలు కోరారు. మా హృదయాలు ప్రేమ రహితమైన మరుభూములుగా వుంటున్నాయి. ప్రేమాంకురములు పెంపు చేయాలని మా అభిలాష. అది నీరు కోరుతుండది. ప్రేమసుధా వర్షము వర్షింపగ ప్రేమనదులు ప్రవహింపగ మురళి గానము సేయగదె అనగా ఏమిటి? ఆ ప్రేమ పలుకుతే సుధావర్షము. ప్రేమ హృదయమే భూమి. ప్రేమ ప్రచారమే జలము. ప్రేమ ఫలమైన ఆనందము. ఈ ఆనందమనే ప్రవాహమే ప్రేమ సముద్రము. ఈ అనుగ్రహ సముద్రము లోపల ఈ అల్పమైన జీవి అంకితము కావాలనుకున్నప్పుడు ప్రేమ తత్వాన్ని మనము పొందాలి. దీనినే త్యాగము తో కూడిన భోగము అన్నారు. దేహసంబంధమైన భోగము కాదు. మనో సంబంధమైన భోగము కాదు. ఆత్మ సంబంధమైన భోగము ఇది. సహజ సిద్ధమైనది. ఇది కల్పితము కాదు. ఇది కృత్రిమము కాదు. కేవలము ఇది ఆనందము తో కూడినది. కనుక విద్యార్థులారా ఈ ప్రపంచాన్ని ప్రేమ చేతనే దేదీప్యమానంగా వెలిగించండి. ఈనాడు ప్రేమ అనేదే శూన్యమై పోయింది. మనిషికి మనిషికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గున మండిపోతున్నది. కనుక మనము ప్రేమను పెంచుకోవాలి.